శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కేఎస్.జవహార్‌ని కలిసిన ఎమ్మెల్సీ బీద




**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త – వైద్యం** రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కేఎస్.జవహార్‌ని విజయవాడలోని వారి కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. కేఎస్ జవహార్‌ని బీద రవిచంద్ర శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కేఎస్ జవహార్‌తో బీద చర్చించారు. ఎస్సీ కమిషన్ సభ్యులు డా.శ్రీపతి బాబు, డా.గౌతమ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జులై 7, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామ ర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తు తం జలాశయం లో 35.080టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్ సికి 50, పెన్నా డెల్టా 1200 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 92.964 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే వ్యక్తులను మీరు ప్రోత్సహిస్తారా జగన్ : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు జూలై 7, ప్రభాతవార్త :** రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నా హిందూ ధర్మానికి, దేవుళ్ళకు అవమానం జరిగితే స్పందించాల్సిన బాధ్యత సాటి భారతీయుడిగా నాపై ఉంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈరోజు హిందువులపై మాట్లాడాడు, రేపు క్రిస్టియన్, ముస్లింలపై మాట్లాడడని మీరు గ్యారెంటీ ఇస్తారా జగన్ రెడ్డి. హిందూ దేవుళ్లపై, సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను మీరు ఎలా సమర్థిస్తారు జగన్ రెడ్డి రూరల్ ప్రజా జీవితంలో జగన్ రెడ్డి కొనసాగాలంటే కోట్లాదిమంది భారతీయులకు క్షమాపణ చెప్పాలి. నేను ఎమ్మెల్యేగా కాకుండా ఓ సామాన్య భారతీయుడుగా మాట్లాడుతున్నా, నేను భారతీయుడిని, హిందువుని. పరామతాలతో కలిసి నడిచే ధర్మం నాకు హిందూ ధర్మం నేర్పింది. అన్ని కులాలు, మతాలను గౌరవించే వ్యక్తిని నేను. మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు మాట్లాడా. క్రిస్టియన్ లకి అండగా ఉన్నా. హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తులకు జగన్ మద్దతు ఇస్తుంటే మాట్లాడాల్సి వస్తుంది. హిందూ మత విశ్వాసలపై మాటల దాడులు చేస్తున్న జోసఫ్ ప్రశ్న రావన్ ని ఎలా సమర్థిస్తారు జగన్ రెడ్డి దేవుళ్ళని నమ్మడం, నమ్మకపోవడం వారి ఇష్టం. దేవుళ్ళని తిట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు. ఒకపక్క హే రామ్ అంటావు, మరో పక్క జోసఫ్ ప్రశ్న రావన్‌ని ఎలా సమర్థిస్తావ్ జగన్ రెడ్డి బాధతో అడుగుతున్నాను జోసఫ్ ప్రశ్న రావన్ మాట్లాడిన మాటలు విన్నారా. రాముడిని, రామాయణాన్ని, మహా భారతాన్ని జోసఫ్ రావన్ మాట్లాడిన మాటలు విని జగన్ రెడ్డి ఎలా సమర్థిస్తారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజా సంక్షేమం, ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే కూటమి ప్రభుత్వ తొలి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## కూటమి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే రావణ్ అరెస్ట్ డ్రామా

- ఉపా చట్టం ప్రయోగంపై దేశవ్యాప్తంగా భారీ వ్యతిరేకత
- దాన్నుండి దృష్టి మళ్లించేందుకే మతం రంగు పులిమిన సిఎం చంద్రబాబు
- చంద్రబాబు పై ధ్వజమెత్తిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త – వైద్యం** కూటమి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే రావణ్ అరెస్ట్ డ్రామా ఆడుతున్నారని, ఉపా చట్టం ప్రయోగంపై దేశవ్యాప్తంగా భారీ వ్యతిరేకతను చూపుస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు పరాకాష్ట రావణ్ అరెస్ట్ చేసారని శాంతిభద్రతల వైఫల్యాలు, కస్టోడియల్ డెత్స్ నుంచి డైవర్షన్ పాలిటిక్స్ కూటమి ప్రభుత్వం కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. కూటమి వైఫల్యాల నుంచి తెలివిగా తప్పుకుంటున్న బాబు, లోకేష్‌లు తెలివిగా పవన్ కళ్యాణ్‌ను సిఎం చంద్రబాబు వాడుకుంటున్నారన్నారు. రావణ్ వ్యాఖ్యలతో మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదు కానీ ఉపా చట్టం ప్రయోగించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని, పోలీస్ స్టేషన్లలో లాకప్ డెత్‌లు, శవాల మాయం వంటి అరాచకాలు రాజ్యమేలుతున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాయికృష్ణ, క్రాంతి కుమార్ వంటి బాధితుల కస్టోడియల్ మరణాలపై తాము చట్టాన్ని, పోలీసు వ్యవస్థను ప్రశ్నిస్తుంటే, ఆ పరిపాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు నాయుడు అత్యంత చాకచక్యంగా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సాధారణ రాజకీయ విమర్శలు చేసే యూట్యూబర్ రావణ్‌పై ఉగ్రవాదులకు ప్రయోగించే ఉపా చట్టాన్ని బనాయించి, ప్రతిపక్ష సోషల్ మీడియా కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని విమర్శించారు. రావణ్ వ్యాఖ్యలతో వైయస్సార్సీపీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేసారు. ఉపా కేసుపై దేశవ్యాప్తంగా వస్తున్న తీవ్ర వ్యతిరేకతను తట్టుకోలేకే, చంద్రబాబు ఈ వివాదానికి మతం రంగు పులుముతూ తన రాజకీయ స్వార్థం కోసం పవన్ కళ్యాణ్‌ను అడ్డం పెట్టుకుని ఆడుకుంటున్నారని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ఈ జిమ్మిక్కులు ఆపి, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, పోలీస్ వ్యవస్థను రాజకీయ అణిచివేతకు వాడుకోవడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో వైయస్సార్సీపీ పోలీసు వ్యవస్థను, చట్టాన్ని ప్రశ్నించిందే తప్ప ఎక్కడా పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడలేదు. అయినా పవన్ కళ్యాణ్ వైయస్సార్సీపీపై ఎందుకు విరుచుకుపడుతున్నారో అర్థం కావడం లేదు. చంద్రబాబు తన ప్రభుత్వంపై వస్తున్న విమర్శల నుంచి, ఎన్నికల హామీల వైఫల్యాల నుంచి చాకచక్యంగా తప్పుకుంటూ.. ఈ వివాదాన్ని వైయస్సార్సీపీ వర్సెస్ పవన్ కళ్యాణ్‌గా మార్చి తండ్రీకొడుకులు క్షేమంగా తప్పించుకుంటున్నారు. ఏ ఇష్యూ వచ్చినా పవన్ కళ్యాణ్‌ను వాడుకుని డైవర్ట్ చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. ఈ విషయం పవన్ కళ్యాణ్‌కు తెలిసి జరుగుతుందో తెలియక జరుగుతుందో ఆయనకే తెలియాలయాన్నరు. రావణ్ వ్యాఖ్యలు అభ్యంతరకరమైతే అవి ఏడాది క్రితం చేసినవని, ఇన్నాళ్లూ కూటమి ప్రభుత్వం ఎందుకు ఉపేక్షించింది. కేవలం పవన్ కళ్యాణ్‌ను విమర్శించాడనే నెపంతో ఒక కేసులో బెయిల్ రాగానే మరో కేసు పెడుతూ ఐదు రోజుల్లో ఐదు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమే. సోషల్ మీడియా కార్యకర్తలను, ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేయడానికి చంద్రబాబు దీన్నే మోడల్‌గా వాడుకోవాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబుకు దేవుడిపై నిజమైన భక్తి, భయం లేవు. తిరుమల లడ్డూ విషయంలో అపవిత్రమైన మాటలు మాట్లాడి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. గతంలో ఆలయాల కూల్చివేతలు, హుండీ దొంగతనాలు, తొక్కిసలాటల్లో భక్తులు చనిపోయినప్పుడు ఈ కూటమి ప్రభుత్వం ఉదాసీనంగా ప్రవర్తించింది. మహిళలను మోసం చేసిన బీఆర్ నాయుడు లాంటి వ్యక్తిని పవిత్రమైన టీటీడీ ఛైర్మన్‌గా నియమించడమే చంద్రబాబు భక్తికి నిదర్శనమన్నారు. సాయికృష్ణ, క్రాంతి కుమార్, గంగమ్మ, తిరుపతమ్మ, కళావతి కేసుల్లో ఈ ప్రభుత్వం ఎందుకు పురోగతి సాధించలేదన్నారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రాజకీయ ప్రసంగాలు పక్కనబెట్టి చంద్రబాబుపై భక్తి ప్రదర్శిస్తున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అబద్దాన్ని నిజం చేయడంలో చంద్రబాబు తర్వాత ఆయన వారసుడు శ్రీధర్ రెడ్డే. ఆయన బూత వైద్యం కూడా చేయగలడు. మంత్రాలు, తంత్రాలు కూడా చేయగలడు కానీ ఆయన మాటలు అతుకులు బొంతలా ఉన్నాయి. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి పవన్ కళ్యాణ్ లాగే శ్రీధర్ రెడ్డి కూడా జిల్లాలో అభాసు పాలు కావడం ఖాయమని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు ఆపి, లాకప్ డెత్స్, శాంతిభద్రతల వైఫల్యాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పరిశ్రమలు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**గూడూరు, జూలై 7, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయలక్ష్మి తులసిదాస్ మెహత ఫౌండేషన్ (ముంబై) ఆధ్వర్యంలో కలర్ షైన్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ. 41 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు, పాఠశాల ఆధునికీకరణ పనులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు పరిశ్రమలు, వ్యాపార రంగాలపై అవగాహన కల్పించడం కూడా అవసరమని పేర్కొన్నారు. పరిశ్రమలను ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా ఉత్పత్తి విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు మెరుగైన అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. చెన్నూరు సమీపంలోని కలర్ షైన్ కంపెనీలో ఐరన్ షీట్ల తయారీ ప్రక్రియను విద్యార్థులు పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ప్రతిభావంతులని, వారి ప్రతిభను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నెల్లూరులో మంత్రి నారాయణ దాతల సహకారంతో 12 ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని ప్రశంసించిన కలెక్టర్, ఇదే తరహాలో పరిశ్రమలు తమ సీఎస్ఆర్ నిధులను ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం కలర్ షైన్ సీఈఓ సమీర్ ఎన్. మెహత, డైరెక్టర్ రాజీవ్ మెహత, యు.ఎన్. శర్మ, హెచ్ఆర్ అధికారి జయశ్రీలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, డి.ఎల్.డి.వో వాణి రెడ్డి, తహసీల్దార్ ఆర్‌వి. ప్రసాద్, ఎంపిడిఓ మధుసూదన్ రావు, ప్రధానోపాధ్యాయులు మామూల జాన్, కలర్ షైన్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిర్దేశించిన గడువులోగా

### ఎస్ఐఆర్ పూర్తి కావాలి



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన గడువు లోగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా బీఎల్‌వోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. కోవూరులోని సచివాలయం-3ను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపులు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా ఓటర్లకు బీఎల్‌వోలు రాకపోతే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌ను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన సచివాలయంలో ఓటరు జాబితా నమోదు, సవరణ ప్రక్రియను పరిశీలించి బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, బీఎల్‌వోలు ఉన్నారు.

## వైయస్ జగన్ మా నాయకుడు

- ఆయనతోనే మా పయనం - అసత్య ప్రచారం నమ్మొద్దు - మాజీ ఎంపీ మేకపాటి



**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని, ఆయన వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే మా పయనం.. ఎన్ని అపోహలు సృష్టించిన.. మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ పార్లమెంట్ సభ్యుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. తాను అనారోగ్యం కారణంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేకపోతున్న అంతే తప్ప ఎలాంటి అపోహలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. తాము పార్టీ మారుతున్నామని వస్తున్న వార్తల్లో నిజం లేదని మంగళవారం రాజమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి సత్యదూర ప్రచారాన్ని ప్రజలు, తమ అభిమానులు నమ్మవద్దని సూచించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రజల్లో సంపూర్ణ నమ్మకం, విశ్వాసం ఉందని, రాష్ట్ర భవిష్యత్తు ఆయనతోనేనని.. జగన్ వెంట నడవడం తాము అదృష్టంగా భావిస్తున్నామని.. త్వరలోనే ప్రజా పోరాటానికి శ్రీకారం చుడతామని రాజమోహన్ రెడ్డి వెల్లడించారు. తమను సంప్రదించకుండా నిరాధార ప్రచారం చేయడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. మేకపాటి కుటుంబం ఇప్పటికీ ఎప్పటికీ.. జగన్ వెంటే నడుస్తుందని తెలిపారు.

## నేడు ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్

### డా.రాయపాటి శైలజ నెల్లూరు పర్యటన



**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త – కలెక్టరేట్** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ గౌరవ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ జూలై 8వ తేది బుధవారం నెల్లూరులో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) ఐపీ భవనం నాలుగో అంతస్తులోని క్లినికల్ లెక్చర్ గ్యాలరీలో వన్ స్టాప్ సెంటర్ల సిబ్బందికి అవగాహన, సామర్థ్య పెంపొందింపు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొంటారని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్ తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 11 గంటలకు నెల్లూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం మధ్యాహ్న భోజన విరామం తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు తిరుగు ప్రయాణమై, సాయంత్రం 7 గంటలకు తాడేపల్లిలోని నివాసానికి చేరుకుంటారని తెలిపారు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ 32 వ ఆరిర్బావ దినోత్సవ వేడుకలు



**కలువాయి జులై 7 ప్రభాతవార్త:** మండలకే ంద్రమైన కలువాయిలోని అరుంధతీయవాడలో ఎంఆర్‌పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను ఆదే విధంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మంగళవారం ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి దండు భార్గవ మాదిగ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరించి కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న కలువాయి, రావూరు ,సైదాపురం ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఇంచార్జి చింతకుంట అంకయ్య మాదిగ మాట్లాడుతు 1994 జులై 7 వ తేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఏర్పడినటువంటి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 32 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా అన్ని ప్రాంతాలలో ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్‌నాయకులు గొంగటి అనంతయ్య, దండు రాజయ్య, వెంకటరమణయ్య, రాజా, కిషోర్, ప్రశాంత్, కళ్యాణ్, విష్ణు, ప్రసాద్, విద్యార్థులు పాల్గోన్నారు.

## పులగం శేషయ్యనాయుడు వర్ధంతి సందర్బంగా అన్నదానం



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** కావలి పంచాయితీ సమితి మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ పులగం శేషయ్యనాయుడు 21వ వర్ధంతి సందర్బంగా మంగళవారం అన్న క్యాంటిన్‌లో మద్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా శేషయ్యానాయుడు కుమారుడు పులగం రామారావు, ప్రసాద్‌రావు, మోహన్‌రావు, స్వర్గీయ పులగం నరసింహారావు కుమార్తె సంధ్యారాణిలు మాట్లాడారు. తండ్రి స్వర్గీయ పులగం శేషయ్యనాయుడు వర్ధంతి సందర్బంగా పేదలకు అన్నాక్యాంటిన్‌లో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ తటపర్తి వాసు, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రామక్రిష్ణ, కోశాధికారి చక్రి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య, జానేష్, శివరామక్రిష్ణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులగం రామారావు దాతృత్వంతో వీల్ ఛైర్ పంపిణీ



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం గ్రామానికి చెందిన సామా జిక సేవకులు పులగం రామారావు దాతృత్వంలో ఆయన తండ్రి పంచాయితీ సమితి మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ పులగం శేషయ్య నాయుడు 21వ వర్ధంతి సందర్బంగా హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్‌ఘని బాష ఆధ్వర్యంలో మంగళశారం స్థానిక వెంగళ రావు నగర్‌లో నివాసం ఉంటున్న నిరుపేద ముస్లిం దివ్యాంగురాలు షేక్.సఫియాబేగంకు వీల్‌ఛైర్ అందజేయడం జరిగింది. సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య, స్వచ్ఛందసంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.బాషాలు పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు ఇటువంటి సేవా కార్యక్రమాలు దాతలు సాహాయ సహకారాలు చేయడం అభినందనీయమని హ్యాపి సంస్త అధ్యక్షులు సయ్యద్‌ఘని తెలిపారు. వీల్‌ఛైర్ అందుకొన్న రామారావుకు, సయ్యద్‌ఘనిబాషాకు కృతజ్ఞతలు తెలిపారు. చేవూరు ప్రభయ్య, విజయ్ దేవరకొండ, హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




**వింజమూరు, జూలై 7, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగ ళవారం వింజమూరులో ఎమ్మార్పీఎస్ 32వ ఆవి ర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థాని క బంగ్లా సెంటర్, అశోక్ నగర్, ఊటుకూరు, తక్కెళ పాడు గ్రామాలలో ఎం ఎస్ పి మండల ఇన్చార్జ్ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ముందుగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ డిఎంఅండ్‌హెచ్ఓ డా. మాసీలామణి, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం గర్వకారణం. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో మొదలైన ఈ ఉద్యమం నేడు ఖండాంతరాలు దాటి దేశ ప్రధానినే కదిలించే స్థాయికి చేరిందంటే అది ఆయన నిరంతర పోరాట ఫలితమే అని కొనియాడారు. మాదిగ అమరవీరుల త్యాగాలను వృథాకాకుండా వ్యూహాత్మకంగా ఉద్యమాన్ని నడిపి, ఎస్సీ వర్గీకరణ ద్వారా 59 కులాలకు న్యాయం చేకూర్చిన గొప్ప నేత మందకృష్ణ మాదిగ అని వారు పేర్కొన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఈ ఏడాది 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను అభినందించి, ఉన్నత చదువులకు సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు రొద్ద కొండయ్య, టిడిపి ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు గంగపట్ల వెంగయ్య మాట్లాడుతూ భవిష్యత్‌లో మాదిగలు ఎస్సీ, ఎస్టీ, బీసీలను కలుపుకొని మహాజన రాజ్యాధికారం సాధించేందుకు సంసిద్ధం కావాలి. ప్రతి ఒక్కరూ ఉద్యమానికి సహకరించాలి అని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలబ ంటి సుధాకర్ మాదిగ, ఎం.ఎస్.పి మండల నాయకులు అంకి పెద్దయ్య, గంగపట్ల నాగ రాజు, గంగపట్ల వెంగళరావు, అంకి వెంకటేష్, ఎ. నాగేష్, ఎ. శ్యాముల్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మాదిగ పెద్దలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్ముడే




**కలిగిరి, జూలై07, ప్రభాతవార్త;** ఈనెల 29వ తేదీ రాన్ను గురుపౌర్ణమిని పురస్కరించుకొని గ్రామాల్లో "త్రైత్రశిద్ధాంతాన్ని గురించి ప్రచారాలు గావిస్తున్నట్లు త్రైత్ర శిద్ధాంత ప్రభోద సేవాసమితి కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం కలిగిరి మండలంలోని కొత్తపేట, పాతనాపురం, అనంతపురం, శిద్దనకొండూరు తదితర గ్రామాలలో త్రైత్ర శిద్ధాత బగవద్గీతా మరియుఅనుబంధ గ్రంధాలప్రచారాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా శ్రీక్రిష్ణుడి రూపాలు ఆయన చూపిన జాఇన మార్గాలగురించి ప్రజలకు వివరించారు. శ్రీకృష్ణునే గురువని , అదేవిధంగా గురుపౌర్ణమికి చంద్రుదుకూడా గుండ్రముగా ఉండునందున ఇవి క్రిష్ణుని అతతారాలేనంటూ ప్రజలకు ప్రబోదివచారు. పొదలకూరు కమిటీ అధ్యక్షులు పొంచిల నరసయ్య ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కొండయ్య, మదు, కిషోర్, నరసారెడ్డి, బాగ్యమ్మ, వరలక్ష్మి, పద్మమ్మ, నవీన్, హరి షకీల, తదితరులు పాల్గొన్నారు.

## అంగ వికలాంగురాలికి' కాకర్ల' బరోసా.



**కలిగిరి, జూలై07, ప్రభాతవార్త;** ఓ అంగవికలాంగురాలు సాయంకోసం యంఎల్‌ఏ కార్యాలయానికి రాగా గుండె చలించిన యంఎల్‌ఏ కాకర్ల సురేష్ ఆవికలాంగురాలాకి అన్నివిధాలా ఆదుకుంటానని బరోసా కల్పించారు . బాదితు రాలు తెలిపిన వివరాల మేరకు కలిగిరి మండలం వీర్నకొల్లు గ్రామానికి చెందినషేక్ మున్నా అనే ఓ ముస్లీం మహిళ చిన్నతనం నుండే పోలియోతో బాధపడుతుంది. అదిచాలదన్నట్లు కొంతకాలం క్రితం విది వక్రీకరించడంతో పక్షవాతంకూడా రావడంతో మంచానికే పరిమితమైంది. అప్పటి నుండీ ఆ మహిళకు అన్నీ మంచంలోనే .రెక్కాడితేకానీ డొక్కాడని ఆకుంటుంలో కూలి చేసుకుంటేనే కూడు. కడు పేదకుటుంభమైన ఆఇంట్లో బర్త మేకలు మేపుకొని జీవనం సాగిస్తున్నాడు. ప్రభుత్వం వారు నెలకు. రు. 6000లు అందజేస్తున్నా అవి మందులకే సరిపోతున్నాయి. ఈ క్రమంలో యంఎల్‌ఏ వద్ద తమ భాదలు చెప్పుకొని సాయమందదామన్న ఓ ఆశతో ఆటోలో మంగళవారం బొమ్మరాజు చెరువులోని యంఎల్‌ఏ కార్యాలయానికి చేరుకుంది. తమ కార్యాలయానికి వచ్చిన బాదితరాలును యంఎల్‌ఏ ఎదురువెళ్లి పలక రించారు. అంతేకాక ఆమహిళ బాధలు తెలుసుకున్నారు. వస్తున్న పించను మందులకే సాలదన్న మహిళ మాటలకు చెలించి పోయారు. వెంటనే జిల్లా అధికారులకు పోన్ చేసి బాదిత మహిళను ఆదుకోవాలంటూ జిల్లా అదికారులకు తెలియపరిచారు. ఆ పేద మహిళకు పక్కాఇల్లు ఇప్పించాలంటూ అధికారులకు తెలియ జేశారు. ప్రభుత్వ భూమికూడా అవకా శాన్నిబట్టి సాయం చేస్తామనడంతో బాదిత మహిళ పొంగిపోయింది. ఇంతమంచి యంఎల్‌ఏకు తన కళ్లతోనే కృతజ్ఞతలు తెలియ జేసింది.

## వెంగమాంబ కళ్యాణోత్సవానికి ముత్యాలు వితరణ



**దుత్తలూరు జులై 7 ప్రభాతవార్త :** మండలంలోని నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోతవ ాల్లోభాగంగా నిర్వహించే కల్యాణ మహోత్సవానికి వినియోగించేందుకు వరికుంటపాడుకు చెందిన వ్యాపారవేత్తలు సుంకర అంజనాద్రి, వెంకటాద్రిలు తన ప్రతినిధులతో 50 వేల రూపాయాలు విలువ చేసే 1.25 కిలో ల ముత్యాలను మంగళవారం ఆలయ వ్యవసాప్థక ప్రధాన ధర్మకర్త వేమూరి ముసలయ్య, ఈవో ఆళ్ళ శ్రీనివాసులరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర రాధాకృష్ణ, బిజెపినాయకులు ఆంద్రా పరంధామిరెడ్డి, మేకపాటి మాలాద్రినాయుడు, నారాయ ణరెడ్డి, మాధవరెడ్డి, వెంకటమోహన్, వెంగళరావు, రమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో అనూషను మర్యాదపూర్వకంగా కలిసిన అట్రాసిటీ కమిటీ మహిళా నేతలు



**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొప్పాల రఘు నేతృత్వంలో కమిటీ మహిళా నేతలు మంగళవారం నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూషను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ ఎన్. జయశ్రీ, నెల్లూరు నగర అధ్యక్షురాలు సి.హెచ్. నాగమణి, కమిటీ సలహాదారు వి. వెంకటేశ్వర్లు ఆర్డీవోకు శాలువాతో సత్కరించి, షీల్డ్ అందజేశారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు, బాధితులకు న్యాయం, జస్టిస్ కె. పున్నయ్య కమిషన్ సిఫార్సుల అమలుపై కమిటీ చేపడుతున్న కార్యక్రమాలను ఆర్డీవోకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ ఏర్పాటు చేయాల్సినటువంటి డివిజన్ స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీకి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పరిష్కారంలో డ్రగ్స్ నిర్మూలనలో కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని ఆర్డీవో నాగ సంతోష్ అనూష హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్ధులకు విధ్యా సామగ్రీ అందజేత




**కలిగిరి, జూలై07, ప్రభాతవార్త;** కొండాపురం మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు దాతలు విద్యాసామగ్రిని అందజేశారు. కొండాపురం మండలం సాయిపేటకు చెందిన స్వర్గీయ తాటికొండ రామూర్తి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం రామూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .అనంతరం సాయిపేట పంచాయితీలోని వెల్లటూరి పాళెం, కొమ్ముపాళెం, నేకూనాంపేటహైస్కూల్ తదితర పాఠశాలల విద్యార్ధులకు పలకలు, నోట్‌బుక్సు, జెమెంటరీ బాక్సులు అందజేశారు. అంగన్వాడీ చిన్నారులకు పలకలు అందజేశారు. జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ తాటికొండ రామూర్తి నాయుడుశేవలను కొని యాడారు. ఆయన బాటలోనే తన కుమారులుకూడా ప్రజా శేవకే పాటు పడుతున్నారంటూ కొని యాడారు. లైఫ్‌లైన్ పొండేషన్ వ్యవస్తాపక అధ్యక్షులు తాటికొండనవీన్ ,నేకూనాంపేటజడ్పీ హైస్కూల్ హెచ్‌యం విడవల పాటి వెంకట రమణ, తెలుగు దేశంపార్టీ నాయకులువల్లూరి వెంకటేశ్వర్లు, సంఘ సంస్కర్త గంటా అరుణ, వైయస్సార్‌కాంగ్రేస్‌పార్టీ నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి




**బిట్రగుంట జూలై 7 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో దేవన బోయిన నాగేశ్వరరావుకు చెందిన 15 గొర్రెలపై మంగళవారం వేకువజామున వీధి కుక్కలు దాడి చేయగా అందులో ఆరు గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఈ మేరకు పశు వైద్యులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని కూడా విలేకరులకు చూపారు. గొర్రెల పెంపకం పై జీవనాధారాన్ని నిర్వహిస్తున్న తనకు జరిగిన నష్టానికి ప్రభుత్వం ద్వారా పరిహారం చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపీడీవో సుబ్రహ్మణ్యాకి ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సమరానికి సన్నద్ధం..!

## నేతలకు దిశానిర్దేశం చేస్తున్న మంత్రులు

**కోట, జులై7 ప్రభాతవార్త :** పంచాయితీల్లో సర్పంచుల పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్‌తో ముగిసింది. పురపాలక సంఘాల్లో పాలక వర్గాలు దిగిపోయాయి. మరో రెండు నెలల్లో ఎంపీటీసీ, జడ్పిటీసీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ నేపధ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ,పార్టీలు దృష్టి సారించాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ బూత్‌లు, ,బ్యాలెట్ బాక్స్‌ల లభ్యతపై అధికారులు సమాచార సేకరణలో నిమగ్నమయ్యారు. కూటమి పార్టీలతో పాటు వైకాపా కూడా స్థానిక సమరానికి తమ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలో ఇప్పటి నుంచే వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. మూడు రోజుల కిందట సీఎం తన సొంత జిల్లాలో పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గూడూరు నియోజకవర్గంలో కూడా స్థానిక శాసన సభ్యులు పాశం సునిల్ కుమార్ వంద శాతం అన్ని పంచాయితీల్లో పసుపు జెండా రెపరెపలడాలని ఇప్పటికే కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా కూటమి నేతలు వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. జిల్లాలో ఒక్కో ఎమ్మెల్యే ఇంట్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి వీటిపైనే ఎక్కువగా చర్చిస్తున్నారు. కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగూరు నారాయణ ఇటీవల జగ్గంపేటలో స్థానిక కసరత్తు గురించి వివరించారు. ఎన్నికలకు వెళ్లే ముందు సంక్షేమ పథకాలను కొత్తవారికి అందించాలనే చర్చ వచ్చింది. వైకాపా నేతలు కూడా స్థానికం పై అంతర్గత సమావేశాలు నిర్వహిచుకుంటున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఎంపీటీసీ, జడ్పిటీసీ సభ్యులు ఎన్నికలు జరిగాయి. ఈ సారి జిల్లాల వారీగా ఎన్నికల నిర్వహించాల్సి ఉంటుంది. పంచాయతీలు, పోలింగ్ బూత్ లతో ఎంపీటీసీ స్థానాలతో అధికారులు మ్యాపింగ్ చేస్తున్నారు.

## నర్రవాడ బ్రహ్మోత్సవాలకు 20 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**ఉదయగిరి, జులై 7, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని దుత్త లూరు మండలంలో గల శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాల సందర్బంగా భక్తుల సౌకర్యార్థం కోసం జులై 8,9వ తేదీల్లో ఏపీఎస్‌ఆర్టీసీ ఉదయగిరి డిపో ఆధ్వర్యంలో ఉదయగిరి, సీతారాంపురం, పోరుమామిళ్ల బద్వేల్ నుంచి అలాగే నెల్లూరు నుంచి 20 ప్రత్యేక బస్సులు నడపటం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణి యకుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచుకున్నట్లు వెల్లడించారు. అలాగే నెల్లూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు డిపోల నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతారని ఆయన అన్నారు. ఇందులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందన్నారు. అలాగే ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు అవకాశాన్ని వినియోగి ంచుకోవాల్సిందిగా డిపో మేనేజర్ రమేష్ కుమార్ కోరారు.

## బ్రహ్మోత్సవాలకు 425 మంది బందోబస్తు




**దుత్తలూరు జులై 7 ప్రభాతవార్త :**వెంగమాంబ బ్రహ్మోత్స వాలలో కీలకమైన బుధ, గురువారాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘట నలుజరగకుండా 425 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహి స్తున్నట్లు కావలి డిఎస్‌పి వివి రమణ కుమార్ పేర్కొ న్నారు. మంగళవారం నర్రవాడలో ఆయన దేవాదాయశాక అధికారులతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహి ంచారు. ఆయన మాట్లాడుతు బందో బస్తును ఐదు సెక్టార్లుగా విభజించి విధులు కేటాయించడం జరిగిం దన్నారు. బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త వేమూరు ముసలయ్య, ఉత్స వాల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఆలయ ఈఓఆళ్ళ శ్రీనివా స్‌రెడ్డి, తహసిల్దారు యనమల నాగరాజు, ఎంపిడిఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇనుప మెట్లు నిర్మాణంపై వివాదం



**ఉదయగిరి, జులై 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బాలాజీ నగర్ ఆనుకొని ఉన్న మురికి పంచాయతీ కాలువపై అక్రమ మెట్లు నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ సిబ్బంది అక్రమంగా నిర్మించిన మెట్లను తొలగింపు చర్యలు చేపట్టగా నిర్మాణ పనులు చేపడుతున్న దుకాణ యజమాని కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ బాలాజీ నగర్ సమీపంలో ఓ దుకాణ యజమాని అక్రమంగా నిర్వహించిన తణుకు మెట్లను తొలగించాలని స్థానికులు గ్రామ పంచాయతీ లో ఫిర్యాదు చేయగా సిబ్బంది ఆ నిర్మాణ పనులను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దానితో దుకాణ యజమాని పంచాయతీ సిబ్బంది మధ్య వాగ్వాదం తీవ్రంగా దాల్చింది. ఎస్సై మహేందర్ జోక్యంతో ఇరువర్గాల మధ్య సమస్యను పరిష్కారం కొరకు వెంటనే నిర్మించిన ఇనుప మెట్లను తొలగించాలని దుకాణ యజమాని ఆదేశించారు. వారం రోజుల్లో ఏర్పాటు చేసిన ఇనుపమెట్లను తొలగింపు చర్యలు చేపడతామని దుకాణ యజమాని చెప్పడంతో ఇరు వర్గాల మధ్య ఏర్పడిన వాగ్వాదం సర్దుమణిగింది. ఎవరైనా అక్రమ నిర్మాణాలు పంచాయతీ స్థలంలో నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మహేంద్ర హెచ్చరించారు.

## ప్రైవేట్ సంస్థల యాప్‌లను వెంటనే రద్దు చేయాలి

### - సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు బి.వి.రమణయ్య డిమాండ్



**గూడూరు, జులై 7, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లను నష్టపరుస్తున్న ర్యాపిడో, ఉబర్, ఓలా, లాంటి ప్రైవేటు సంస్థల యాప్‌ల వల్ల ఆటో డ్రైవర్ల కుటుం బాల తీవ్రంగా నష్టపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ సంస్థల యాప్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు బి.వి.రమణయ్య మంగళవారం గూడూరులోని సిఐటియు కార్యాలయంలో జరిగిన మార్కెట్ సెంటర్ ఆటో యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయని, ఆ కారణంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని, నేడు మడిచమురు ధర 80 డాలర్లకి తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు అయితే ఆకాశ్నానటుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ధరలు తగ్గించాలని, అలాగే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ కార్యదర్శి యమ్.అర్జున్, సహాయ కార్యదర్శి కె.శీనయ్య, ట్రెజరర్ ఎస్.డి.ఖాదర్ బాషా, కమిటీ మెంబర్లు వి.కోటయ్య, ఎస్.కె.షారుక్, ఆర్. సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మెరుపు దాడులు



**గూడూరు రూరల్, జూలై 7, ప్రభాతవార్త :** ఆహార భద్రత చట్టంను సక్రమంగా అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ సి. విజయ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని మహాత్మా బా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, చెన్నూరులోని మండల ప్రజా పరిషత్ పాఠశాల, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం అమలు పై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. చట్టం స్ఫూర్తితో అధికారులు అడుగులు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనం కార్యక్రమాల పై దృష్టి సారిస్తున్నామన్నారు. హాస్టల్‌లోనీ వంట గదిని, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు చిన్నారులకు బాలింతలకు అందుతున్న పోషకాహార రికార్డులను పరిశీలించారు.

## కావలి రోటరీ క్లబ్ నూతన పాలకవర్గం ఎంపిక




**కావలి, జులై 7 ప్రభాతవార్త :** కావలి రోటరీక్లబ్ నూతన పాల కవర్గం మంగళవారం స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటుచసి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడ ంజరిగింది. రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడుగా గునుపాటి సురష్, రూల్ కార్యదర్శిగా తోట శరన్‌కుమార్‌ని ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు మిగిలిన పాలకవర్గాన్ని కూడా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నూతన పాలకవర్గాన్ని దుశ్శాలువాల, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. గతంలో రోటరీక్లబ్ అధ్యక్షునిగా రమేష్‌రెడ్డి, కార్యదర్శిగా జి.రమేష్‌రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుణపాటి సురేష్‌రెడ్డి మాట్లాడ ఉతూ అందరి సహకారంతో సమర్థవంతంగా నిర్వహించి రోటరీక్లబ్‌కు మంచిపేరు ప్రతిష్టలు తీసుకువచ్చి ముందుకు తీసుకువెలతానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగాతీర్చిదిద్దేలా శిక్షణ



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అంది స్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దే ందుకు సావిత్రిబాయి పూలే,జాతీయ మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు నుంచి అసిస్టెంట్ టీమ్ కన్వీనర్ నయనా మంగళవారం కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రాజెక్టు పరిధిలోని ఎంపిక చేసిన 30 మంది అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయడానికి ఉన్న అవకాశాలపై ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు 8 ప్రశ్నలతో ఒక పత్రాన్ని ఇచ్చి వారి ద్వారా సమాచారం సేకరించారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న పనితీరును మరింత మెరుగుప రచుకోవడమే కాకుండా వారికి ఎటువంటి శిక్షణ ఇవ్వాలో అనే అంశాలపై కూడా ప్రస్తుతం వారి దగ్గర నుంచి సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. పూర్తి నివేదికను ప్రాజెక్టు అధికారులకు అందజేసి దానికి అనుగుణంగా వారి బాధ్యతలపై నిశిత పరిశోధన చేపట్టి మరింత మెరుగైన శిక్షణ వారికి అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి అనూరాధ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలకు ఏ విధమైన శిక్షణ ఇవ్వాలో ప్రస్తుతం ఢిల్లీ నుంచి వచ్చి ప్రాజెక్టు అధికారి నివేదికను ఇవ్వడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా త్వరలో శిక్షణా కార్యక్రమాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు సీడీపీవో శారద ఎంపిక చేసిన 30 మంది అంగన్‌వాడీలతో గ్రూప్ డిస్కషన్‌లో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం : తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న**



**విడవలూరు, జూలై 7 ప్రభాతవార్త :** మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) ఆదేశించారు. మంగళవారం రామతీర్థం, రామచంద్రపురం, దండిగుంట గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో ఆమె ఎస్ఐఆర్ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఓటరు వివరాల డిజిటల్ నమోదు 59 శాతం పూర్తైందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేయా లని సూచించారు. ప్రతి బీఎల్‌వో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను తప్పనిసరిగా కలుసుకుని ఫారాలను సక్రమంగా సేకరించాలని, వివరాలను క్షుణంగా పరిశీలించి వెంటనే డిజిటల్ నమోదు చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరి పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి బాధ్యతా యు తంగా వ్యవహరి ంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తిచేయాలని తహశీల్దార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, ఆర్ఐ అబ్దుల్ సలాం, బిఎల్వోలు పాల్గొన్నారు.

## చిట్టేడులో దాహం.. దాహం

**కోట, జూలై 7 ప్రభాతవార్త :** కోట మండలం చిట్టేడు గ్రామ పంచాయతీలో గత మూడురోజులుగా తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి సరఫరా అయ్యే పంచాయతీ మోటార్ కాలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు బావుల వద్దకు వెళ్లి బిందెడు నీళ్ల తాగేందుకు ఇవ్వాలని బతిమిలాడుతున్నారు. తమ బావుల్లో కూడా నీళ్ల ఎండిపోయాయని, ఎవరూ తమ ఇళ్లకు రావద్దని పలువురు చెప్పుండటంతో బిందెలను చంకన పెట్టుకుని గ్రామమంతా తిరుగుతున్నారు. పలువురు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. గ్రామంలో మోటార్ కాలిపోయి మంచినీటి సమస్య ఏర్పడిందని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ప్రత్యేకాధికారి ఆలీబాషాను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, మోటార్ కాలిపోయిందని, నేడో రేపు బాగు చేయించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**బిట్రగుంట జూలై 7 ప్రభాతవార్త :** బోగోలు పంచాయతీ లోని బేతనియపేట గ్రామము నందు ఎంఆర్పిఎస్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బోగోలు మం డల ఇన్చార్జి చేవూరి కిరణ్ ఆదేశాలతో మంగళ ‍వారం ఎంఆర్పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బేతనియపేట గ్రామస్తులు అయిన దావులూరి. రమేష్ మాదిగ, బంక. ఫిలిప్ మాదిగ, మార్లపాటి. పాపారావు మాదిగ, గోశాల.శ్యాంసుందర్ మాదిగ, కందల.అరుణ్ కుమార్ మాదిగ, ఇత్తడి.ఏసుపాదం మాదిగ,గుంటగాని. రత్నకుమార్ మాదిగ, గోచిపాతల. సందీప్ మాదిగ, పరుసు.రవీంద్ర మాదిగ,తాతపుడి. ప్రదీప్ మాదిగ, పులిందల. ప్రశాంత్ మాదిగ, కందల.దీపక్ స్వరాజ్ మాదిగ, తానేటి. అభిషేక్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు సీనియర్ మండల నాయకులు మర్లపాటి. ఇశ్రాయేల్ జెండా ఆవిష్కరణ చేసినారు.

## రైతుల మోటారు పరికరాల చోరీ

**బిట్రగుంట జూలై 7 ప్రభాతవార్త** బోగోలు మండలం చెంచులక్ష్మి పురం, కొత్తూరు గ్రామాల్లో రైతులకు సంబంధించిన వ్యవసాయ మోటార్ పరికరాలు, కేబుల్ వైర్లు సోమవారం రాత్రి చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ విషయమై బాధితులు బిట్రగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నేడు టీడీపీ మండల సమావేశం :నాపా వెంకటేశ్వర్లు నాయుడు



**కొడవలూరు, జులై 7 ప్రభాతవార్త:** టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు క్యాడర్ క్యాలెండర్‌లో భాగంగా బుధవారం కొడవలూరు గ్రామంలోని షాదీ మంజిల్‌లో ఉదయం 11 గంటలకు మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు తెలిపారు. జెడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యులు, క్లస్టర్ కోకన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యుయూఏ) ఛైర్మన్లు, ఆలయ కమిటీ ఛైర్మన్లు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, పార్టీ వివిధ స్థా యి నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం



**విడవలూరు, జూలై 8 ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రేపు (గురువారం) ఉదయం 10.30 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం. నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వివిధ శాఖ లకు సంబంధించిన అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు

## ఘనంగా వెంబమాంబ గ్రామోత్సవం

## అమ్మవారికి అడుగడున నీరాజనం



**దుత్తలూరు జులై 7 ప్రభాతవార్త** జిల్లాలో ప్రసిద్ది చెందిన నర్రవాడ వెంబమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. దీంతో భక్తుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు అయిన మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వెంగమాంబ గురవయ్య ఉత్సవమూర్తులను అలంకరించి ఊరేగించారు. అంతకముందు వెంగమాంబ గురవయ్య దంపతులకు చక్రస్నానం చేయించారు. పులివర్తి వంశీయులు సమర్పించిన పట్టు వస్త్రాలతో అలంకరించారు. గ్రామోత్సవం కన్నుల పండుగగా సాగింది. నర్రవాడ ,గుదేవారిపాలెం, ఉలవపాలెం, గ్రామోత్సవానికి భక్తజనం నీరాజనాలు పలికారు.


### శ్రీ ధర్మరాజ స్వామి వారి దేవస్థానము

గూడూరు టౌన్ & మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ప్రకటన నెం. నిల్/2026 తేది: 04.07.2026

**సీల్డ్ టెండరు ప్రకటన**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు టౌన్ లొ వెలసియున్న శ్రీ ధర్మరాజస్వామి వారి దేవస్థానమునందు తేది.15.08.2026 నుండి 17.08.2026 వరకు జరుగు నూతనంగా నిర్మాణం చేసిన మూడంతస్తుల రాజగోపురం శికర కలిసా ప్రతిష్ఠ సందర్భంగా దేవస్థానము వద్ద ఈ క్రింది చూపబడిన పదకుండు పనులు ఏర్పాటు చేయుటకు సీల్డు టెండరు కోరడమైనది. టెండరు షెడ్యూలు కొరకు రూ.200/-చెల్లించి ప్రకటన తేది నుండి తేది.15.07.2026 సాయంత్రం 05.00 గం"ల వరకు దేవస్థాన కార్యాలయమునందు పొందవచ్చును. పూర్తి చేసిన షెడ్యూలను సీల్డు కవరులో ఉంచి తేది.16.07.2026 ఉదయం 10.00 గం"ల లోపు దేవస్థానము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదే రోజు ఉదయం 11.00 గం"లకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు ఓపన్ చేయబడి దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆమోదమునకు లోబడి తక్కువ టెండరుదారుని పేర్లు ప్రకటించబడును. పూర్తి వివరములకు పై కార్యాలయమునందు సంప్రదించవలెను.

| క్ర.నెం. | ఏర్పాటు చేయవలసిన పని | ధరావత్తు రూ. | కాలపరిమితి |
|---|---|---|---|
| 1 | పుష్పము మరియు పూలమాలలు | రూ. 5,000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 2 | విద్యుత్ దీపాలంకరణ మరియు సౌండ్ సిస్టం | రూ. 10000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 3 | క్లాత్ పందిళ్ళు & హైరర్స్ | రూ. 5000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 4 | చలువ పందిరిలు | రూ. 10000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 5 | వైట్ వాషింగ్ మరియు రంగులు | రూ. 5000/- | రాజగోపురం శికర కలిసా ప్రతిష్ఠ సందర్భంగా |
| 6 | ప్రింటింగ్ (వాల్ పోస్టర్, ఆహ్వాన పత్రికలు) | రూ. 5000/- | రాజగోపురం శికర కలిసా ప్రతిష్ఠ సందర్భంగా |
| 7 | ఫ్లెక్స్ ప్రింటింగ్ | రూ. 5000/- | రాజగోపురం శికర కలిసా ప్రతిష్ఠ సందర్భంగా |
| 8 | యాగ్నిక స్వాములు | రూ. 5000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 9 | పల సరుకులు | రూ. 5000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 10 | అన్నదానము | రూ. 5000/- | 15.8.2026 నుండి 17.8.2026 వరకు (3 రోజులు) |
| 11 | గోపురం సెంట్రింగ్ ఏర్పట్లు | రూ. 5000/- | రాజగోపురం శికర కలిసా ప్రతిష్ఠ సందర్భంగా |

చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

కార్యనిర్వాహణాధికారి సెల్ 91-7981294396



### డాక్కుమెంటు పోయినది

నా తాలూకు 24.06.2026 తేది కావలి స.రి.ఆఫీసు దస్తావేజు నెం.5662/2026గా రిజిష్టరు కాబడిన దస్తావేజు ద్వారా నాకు సంక్రమించిన ముసునూరు గ్రామ సర్వే నెం. 1027 & 69-2 భూమిలో లే-అవుట్ నందు ప్లాటు నెం. 114 గాగల 224 చ.గజముల స్థలమునకు లింకు డాక్యుమెంటు అయిన 31.07.2010 తేదిన నెం. 4828 / 2010 గా కావలి స.రి.ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ పత్రము 01.07.2026 తేదీన ముసునూరు ఆటో స్టాండు నుండి మీ సేవకు పోవు చుండగా పోయినది. దొరికిన వారు తెలియజేయగలరు.

MANNEMELA SRINIVASULU REDDY
Cell: 9676978332


## కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసును కొట్టివేసిన హైకోర్టు



**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త - వైద్యం:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై అకారణంగా చేయి చేసుకున్న, పొదలకూరు సబ్ ఇన్స్పెక్టర్ హనీఫ్ చర్యలను నిరసిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పొదలకూరు పోలీస్ స్టేషన్ ఎదుట, భారీగా విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేశారు. హరికృష్ణ అనే రైతు వద్ద ఎలక్ట్రికల్ ఏఈఈ 40 వేలు లంచం తీసుకుని, తెలుగుదేశం పార్టీ నాయకుల రెకమండేషన్ కావాలని తెలియజేయడంతో నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వమని ఏఈఈ ని అడిగిన హరి కృష్ణ ను పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో పెట్టి అకారణంగా కొడుతూ, వీడియో తీసి తెలుగు దేశం నాయకులకు చూపించిన విషయం తెలుసుకొని, పోలీస్ చర్యలకు నిరసనగా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి పై, తనపై బెదిరింపులకు పాల్పడ్డాడని ఎస్ఐ హనీఫ్ తానే స్వయంగా ఫిర్యాదు చేయడంతో, పోలీసులు కక్షపూరితంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనపై అకారణంగా అక్రమ కేసు బనాయించారంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో, పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పుతో పోలీసులు ఇకనైనా అక్రమ కేసులు బనాయించడం మానుకుంటారా, లేదా కక్ష సాధింపులకు పాల్పడుతూ, అక్రమ కేసుల పర్వాన్ని కొనసాగిస్తారో వేచి చూడాలి.

## శ్రీచైతన్య డిగ్రీ కళాశాల ప్రథమ సెమిస్టర్ ఫలాతాల్లో విజయభేరి

**కావలి, జూలై 7 ప్రభాతవార్త :** విక్రమసింహపురి విశ్వ విద్యాలయం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కవల విద్యార్థులు ప్రతిభ కనపరచి ఫలితాలు సాధించి విజయబేరీ మోగించడం పట్ల కళాశాల యాజమాన్యం మంగళవారం హర్షం వ్యక్తం చేసింది. ఈ పరీక్ష ఫలితాల్లో బిఎస్‌సిలో షేక్ రబియా 9.64, సుమయా రిజ్వాన్ 9.64, బిఎస్‌సి(కంప్యూటర్‌సైన్స్)లో షేక్ సుహానా 9.56, జి.అమృతవల్ల 9.48, బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్) విద్యార్థి షేక్ తహాసిని 9.00 బిసిఏ విద్యార్థి షేక్, నజియా 9.00, బిఏ విద్యార్థి వసంతలక్ష్మి 9.10, పల్లవి 8.80 సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అద్భుత విజయాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. డైరెక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ నిరంతర సాధన, అధ్యాపకుల మార్గదర్శకత్వం ఈ విజయానికి కారణమయ్యాయని తెలిపారు. ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సాధించిన ఈ అద్భుత ఫలితాలు ప్రతి ఒక్కరికి గర్వకారణం అన్నారు. విద్యార్థుల విజయానికి కృషిచేసిన అధ్యాపకులకు, సహకరించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ కళాశాల ఖ్యాతిని మరింత పెంచాలని కోరారు. కళాశాల యాజమాన్యం, నాక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికాంత్ మరియు సిబ్బంది కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ప్రశ్న రావణ్ నెల్లూరు జైలుకు తరలింపు

**నెల్లూరు క్రైమ్, జూలై 7, ప్రభాతవార్త:** హిందూ దేవుళ్లను అవమానించడంతోపాటు, మావోయిస్టు పార్టీకి అనుకూలంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన కేసులో ప్రశ్న రావణ్‌ను పోలీసుల అరెస్టు చేసి గన్నవరం కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. నేస్తమా ఆదేశాల మేరకు ప్రశ్న నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజులను దూషించిన కేసులోనూ నెల్లూరు దర్గా మిట్ట పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదయి ఉంది.

## విద్యుత్ సరఫరా అంతరాయం

**నెల్లూరు, జూలై 7, ప్రభాతవార్త - వైద్యం :** 33/11కేవీ శెట్టిగుంట రోడ్డు సబ్ స్టేషన్‌లోని 11కేవీ డిఎస్ నగర్, 11కేవీ డిఎస్ నగర్ ఇండస్ట్రియల్ ఫీడర్స్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా క్రింది ప్రాంతాలలో నిలిపివేయబడునని విద్యుత్ ఏఈ శ్రీధర్ తెలిపారు. మధురా నగర్, ప్రశాంతి నగర్, 3వ మైల్, రాజీవ్ గాంధీ కాలనీ, వెంగల్ రెడ్డి నగర్, సాధవారి పాలెంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**గూడూరు, జూలై 7, ప్రభాతవార్త :** గూడూరు రైల్వే జంక్షన్‌లో పడమర వైపు గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు మృతుడు వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృత దేహాన్ని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. వివరాలు తెలిస్తే గూడూరు రైల్వే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలను గడువులోగా సమర్పించాలి

### తహసీల్దార్ కె.జయజయరావు



**కోట,జులై 7 ప్రభాతవార్త** సర్ ప్రక్రి య లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలను పూరించి నిర్ణీత గడువులోగా ప్రతి ఓట రు తప్పనిసరిగా బూత్ లెవెల్ అధికారికి సమర్పించాలని కోట మండడల తహసీల్దార్ కె.జయ జయరావు ,ఎంపి డివో ఆర్.దీలిప్‌కుమార్‌లు సూచించారు.వారు మంగళవారం మండలంలోని చెందో డు,కోట,పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించారు జరిపారు. ఈ సందర్భంగా తహి సీల్దార్ జయజయరావు మాట్లాడుతూ 14వ తేదీలోపు ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌ఓలకు అందించా లన్నారు. లేని పక్షంలో ఆగస్టు 22 న ప్రచురించి ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు కోల్పోతారని స్పష్టం చేశారు.అన్ని గ్రామాల్లో డిజిట లైజేషన్ ముమ్మరంగా జరుగుతుందన్నారు. సర్ పత్రాల నమోదును సమ గ్రంగా పరిశీలించాలని, కొత్తగా ఫోటోలు అతికించాలని, స్పష్టంచేశారు. ఓటరు జాబితాలో పోరపాట్లను సవ రించడం ,కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జయ జయరావు కోరారు.కేంద్ర ఎన్ని కల సంఘం మార్గదర్శకలకు అనుగుణంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయనకోరారు. డిజిట లైజేషన్‌కు మరో వారం రోజుల మాత్రమే సమయం ఉందన్నారు. వారుతో పాటు పంచాయతీ కార్యదర్శి, కిరణ్ కుమార్ బి.రఘురామ్,మేకలగోపాల్,తదితరులు ఉన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి



**కోట, జూలై 7 ప్రభాతవార్త** ప్రత్యేక ఓట ర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కోట మండల తహశీల్దార్ కె.జయజయరావు కోరారు. మంగళవారం మండలంలోని కోట, చెం దోడు, గూడలి,వెంకన్న పాళెం, తిన్నెలపూడి, అల్లంపాడు, కర్లపూడి, సిద్ధవరం, కొత్తపాళెం, తదితర గ్రామా ల్లోని ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించి ఓటర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి ఎస్ఐఆర్ ప్రక్రియను తమ అర్హతను నిరూపించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ఓటర్ల జాబితాలో పేరు కొనసాగింపుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 14వ తేదీలోపు ఈ ప్రక్రియను నూరుశాతం విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వీపీఆర్ దంపతులు





**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సామాజిక సేవా భావంతో వీపీఆర్ ఫౌండేషన్ అధినేతలు ముందుకు సాగుతున్నారని పాటూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు సింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి అన్నారు. కోవూరు మం డలం గంగవరం గ్రామ పంచాయతీలో మంగళవారం వీపీఆర్ నేత్ర బస్సు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో పైసా ఖర్చు లేకుండా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు సైతం ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. తాను 40 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్నానని, ఇంత వరకు ఏ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యే ఇటువంటి సేవ చేయలేదని, ఇటువంటి వ్యక్తులు నెల్లూరు జిల్లాకు దొరకడం ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్ర మాలను చేపడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నేపల్లి నాగేంద్రబాబు, తలారి ఏడుకొండలు అజకంటి శ్రీనివాసులు, మురళి, శ్రీనివాసులురెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కోవూరు విద్యార్థికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్

**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాము లు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కోవూరుకు చెందిన ఆర్కెటిక్ ఇంజనీరు లీలామోహన్ కుమా రుడు ఏ. లెన్నిలీసాన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అందు కున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని హల్లెల్ మ్యూ జిక్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన గిన్నిస్ వరల్నడ నరికార్డు బృందంచే నిర్వహించబడిన సామూహిక కీ బోర్డు వాయించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 దేశాల నుంచి 2000 మంది కళాకారులు పాల్గొని గంట సేపు ఆగకుండా కీ బోర్డును ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన 777 మంది విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఏ.



లెన్నిలీసాన్ ఎంపికై ఇటీవల విజయవాడలో జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో అగస్టిన్ దండంగి నుంచి వరల్డ్ రికార్డుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను, మెడల్‌ను అందుకున్నారు. కోవూరుకు చెందిన ఈ విద్యార్థి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకోవడం పట్ల బంధుమిత్రులు, సహచర మిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## మర్రిపాడు జడ్‌పి పాఠశాల విద్యార్ధులకు ఆర్టీసి బస్సు సౌకర్యం.... మంత్రి ఆనం చొరవతో పరిష్కారం



**సంగం జులై 7 ప్రభాతవార్త** సంగం మండలం మర్రిపాడు గ్రామ జెడ్పి ఉన్నత పాఠశాల కు వచ్చే విద్యార్థుల రవాణా సమస్యకు శాశ్విత పరిష్కారం లభించింది. పాఠశాల హెచ్ఎం నర సింహమూర్తి , విద్యార్థుల తల్లిదం డ్రులు,గ్రామ నాయకులు చేసిన విజ్ఞప్తి కి స్పందించిన నెల్లూరు టిడిపి పార్లమెంట్ అధికారప్రతినిది ముత్యాల విజయ్ ఈ సమస్యను రాష్ట్ర దేవాదా యశాఖ మంత్రి ఆనం రామనారాయ ణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. బస్సు సౌకర్యం లేక కొంతమంది చిన్నారులు పాఠశాలకు వెళ్ళలేని పరిస్థితి నెలకొనడంతో ఆర్టీసి బస్సు ప్రారంభమయ్యే వరకు తన సొంత నిదులతో విద్యార్థుల కోసం ప్రత్యే వాహ నాన్ని ఏర్పాటు చేసి ముత్యాల విజయ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సిఫార్సు లేఖను నెల్లూరు ఆర్టీసి డిపిటిఒ షమీమ్‌కు అందజేయగా ఆమెపాటు డిపో మేనేజర్ జి.వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. విద్యార్దులకోసం మర్రిపాడు జెడ్పి పాఠశాలకు ప్రత్యేకంగా సింగిల్ బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు. ఈనిర్ణయంతో విద్యార్థులు, తలిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ధన్యవాదాలు తెలిపారు.

## 99% శాతానికి చేరిన ఎస్ఐఆర్ ప్రక్రియ డిజిటైజేషన్ 57.40 శాతం పూర్తి : తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు,జూలై 7 ప్రభాతవార్త** మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగంగా కొనసా గుతోందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి తెలిపారు. మండలం లోని 55 మంది బీఎల్వోలు పరిధిలో మొ త్తం 41,244 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారాల్లో 40, 831 ఫారాల ప్రక్రియ పూర్తై 99 శాతం పురోగతి నమో దైనట్లు చెప్పారు. మంగళవారం మరో 14 ఫారాల ప్రక్రియ పూర్తయినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 23,674 ఫారాలను డిజిటైజ్ చేయడంతో డిజిటైజేషన్ 57.40 శాతం పూర్త యిందని తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు 23,367 ఫారాలు డిజిటైజ్ కాగా, సాయంత్రం 6 గంటల నాటికి మరో 307 ఫారాలను డిజిటైజ్ చేసి మొత్తం సంఖ్యను 23,674కు చేర్చినట్లు వివరించారు. పర్యవేక్షకుల వారీగా పరిశీలిస్తే ఆర్. అశ్విన్ పరిధిలో 7,308 ఫారాల ప్రక్రియ పూర్తై 100 శాతం నమోదైంది. డిజిటైజేషన్లో కె. మస్తాన్బాబు పరిధి 63.47 శాతంతో తొలి స్థానంలో ఉండగా, పి. రామ్ హరీష్ పరిధి 60.58 శాతం, ఎం. రామగాయత్రి పరిధి 56.27 శాతం, ఆర్. అశ్విన్ పరిధి 56.19 శాతం, ఏవీడీ రామప్రసాద్ పరిధి 51.42 శాతం పురోగతిని నమోదు చేశాయి. మిగిలిన డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## హౌసింగ్ నిర్మాణాలు ఆకస్మిక తనిఖీచేసి పిడి



**సీతారామపురం జులై 7 ప్రభాతవార్త** స్దానిక హౌసింగ్ కార్యాలయాన్ని జిల్లా ప్రాజక్టు డైరక్టర్ ఎం.డి జహీరుద్దీన్ అ హ్మద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాయలంలో నిర్వహిస్తున్న రికార్డులు లబ్దిదారులు వివరాలు గృహ నిర్మాణల పురోగతి ఫెండింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్బంగా అధికా రులు సిబ్బందికి పలు సూచనలు చేస్తు ప్రభుత్వలక్ష్యాలకు అణుగుణంగా గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఎలాంటి ఇ బ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు.కార్యలయ నిర్వహణలో పారదర్శికతతోపాటు నాణ్యత పా టించాలని సూచించారు. ఈ తనీఖిలలో హౌసింగ్ డిఇ పీరా, ఎఇ వెంకటేష్,వర్కింగ్ ఇనస్పెక్టర్ చెన్నరా యులు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల ఉత్తర కాలువ మరమ్మత్తులతో తాగునీటి సరఫరాకు అంతరాయం



**ఆత్మకూరు, జులై7,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో తాగునీటి సమ స్యపై వస్తున్న కథనాలకు ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ సోమశిల జలాశయం నుండి నిరంతరం ఆత్మకూరు పట్ట ణానికి వస్తున్న మంచినీటి సరఫరాకు అక్కడ సోమశిల ఉత్తర కాలువలో మరమ్మత్తుల కారణంగా ప్రస్తుతం నీటిని పూర్తిగా నిలుపుదల చేసి కాలు వను మరమ్మత్తులు చేస్తున్న తరుణంలో కొద్దిపాటి నీటి సమస్య ఏర్పడిన మాట వాస్తవమేనని వెంటనే ఒక్కరోజులోనే మంత్రి ఆనం రామనారా య ణరెడ్డి ఆదేశాలతో అక్కడ అదనపు మోటారు ఏర్పాటు చేసి నీటిని సప్లయి చేసేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రస్తుతం ఆత్మకూరులో నీటి సరఫరా కొనసాగిస్తున్నామని తెలిపారు. పట్టణంలో ప్రస్తుతం నీటి సరఫరా సజావుగా కొనసా గిస్తు న్నామన్నారు. పట్టణంలో ప్రస్తుతం నీటి సరఫరా సజావుగా కొనసాగిస్తున్నామని ఎక్కడైనా నీటి సమస్య తలెత్తిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను కూడా పంపిస్తున్నామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా నీటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అక్కడకు కూడా వాటర్ ట్యాంకులను కూడా పంపిస్తున్నామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా నీటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అక్కడకు కూడా వాటర్ ట్యాంకులు పం పేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కావున రెండు రోజులు జరిగిన నీటి ఇబ్బందికి సహకరించిన ఆత్మకూరు పట్టణ పురప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తాము పట్టణ నీటి సరఫరా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని మన్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ తెలిపారు.

## స్టాక్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి



**కోవూరు జులై 7 ప్రభాతవార్త** ఎరువులు,పురుగు మందుల దుకాణం నిర్వహించే డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి అందులో తప్పనిసరిగా వివరాలను నమోదు చేయాలని పొదలకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివనాయక్ అన్నారు. కోవూరులోని పలు ఎరువుల దుకాణాలును మంగళవారం ఆయన ఆకస్మికంగా తనీఖి చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనలు మేరకు విక్ర యాలు చేపట్టాలన్నారు. దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. అదే విధంగా స్టాక్ బోర్డులో తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. అదే విధంగా స్టాక్ బోర్డులో తప్పనిసరిగా ఎరువుల ధరలు నమోదు చేయాలన్నారు. నిబంధనలో సక్రమంగా పాటించని దుకాణాలపై చట్టపరమైన చర్య తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోవూరు సహాయ సంచాలకులు అనిత,మండల వ్యవసాయాధికారి రజిని, విఐఎ శిరీషా తదితరులున్నారు.

## పునశ్చరణ.. వినూత్న బోధన

### - పాఠశాలల్లో కొత్తగా సంసిద్ధత కార్యక్రమం




**కోట, జూలై 7 ప్రభాతవార్త** వేసవి సెలవుల అ నంతరం జూన్ 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమ య్యాయి. సెలవుల్లో బడికి దూ రంగా గడిపిన విద్యార్థులను మళ్లీ పాఠ్యాంశాల వైపుసంసిద్ధులను చేసేలా విద్యాశాఖ వినూత్న కార్యక్రమాన్ని చేప ట్టింది. ఈ ఏడాది కొత్తగా విద్యాభ్యాసన సంసిద్ధత (రెడీనెస్ ప్రోగ్రాం) రూపొం దించింది. ప్రత్యేకంగా వర్క్‌బుక్‌లను సిద్ధం చేసింది. పైతరగతులకు వచ్చిన విద్యా ర్థులకు ఈ పుస్తకాల ద్వారా గత పాఠ్యాంశా లను పునశ్చరణ చేస్తున్నారు. కొత్త పాఠం మరింత సులువు గతంలో వేసవి సెలవులో పూర్తి చేసుకుని పాఠశాలకు వచ్చే విద్యార్థులకు కొత్త తరగతి పుస్తకాలు అందజేసి వాటిలోని పాఠ్యాంశాలను బోధించేవారు. గత తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలకు పునశ్చరణ ఉండేది కాదు. తరగతి పెరగడంతో విద్యార్థులు అర్థం చేసుకోవడానికి సమయం పట్టేది. ఈ ఏడాది చేపట్టిన రెడీనెస్ ప్రోగ్రాంలో పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవడం ద్వారా కొత్త పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. తదనుగుణంగా విద్యాశాఖ ప్రత్యేక పాఠ్యాంలను రూపొందించింది. వాటిని విద్యార్థి మిత్ర కిట్లతో పాటు అందజేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు తొలుత వీటిని నేర్పిస్తున్నారు. ప్రారంభ దశలో జ్ఞానాత్మకత, శారీరక, సామాజిక భావోద్వేగం అభివృద్ధి చెందుతుంది. మూడో తరగతి దాటిన విద్యార్థులకు తేలికపాటి అంశాలపై నైపుణ్యాలు, మాటతీరు, ప్రాథమిక సంఖ్యాశాస్త్రం, ఉపాధ్యాయుల సూచనలు పా టించడం, తోటి విద్యా ర్థులతో కలిసి నడవడం, చదవడం, రాయడం కారణంగా పోటీతత్వం పెరుగుతుంది. 35 రోజులు పున శ్చరణ చేయించి పరీక్ష నిర్వహిస్తారని ఎంఇఒ-2 మస్తానయ్య తెలిపారు.

## వైభవంగా పల్లకి సేవ





**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థా నంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబ ద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమా లను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఉభయకర్తలుగా కొత్తూరు గ్రామానికి చెందిన నీలపరెడ్డి దయాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ మహోత్సవం



**సీతారామపురం జులై 7 ప్రభా తవార్త** జాతీయ డెంగ్యూ నివారణ మహోత్స వ కార్యక్ర మంలో భాగంగా జిల్లా వైద్యా ధికారి ఎం సింహాచలం ఆదే శాల ప్రకారం ఉదయగిరి మలేరియా సబ్‌యూనిట్ అధికారి షేక్,.గాజుల నౌషద్‌బాబు ఆ ధ్వర్యంలో సీతారామపురం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా క్టర్ స్వప్నరెడ్డి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. పరిశీలించండి.....క్లీన్ చేయండి ..... మూతలు పెట్టండి అనే మూడు నినాదాలతో పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని శారీరాన్ని పూర్తిగా కప్పి ఉండే దుస్తులు ధరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## కావలిలో పనిచేయడం సంతోషంగా ఉంది : మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** కావలి ప్రశాంతమైన పట్టణం అని ఇక్కడ పనిచేయడం చాలా సంతోషంగా ఉందని మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి శ్రీకాకుళం కార్పోరేషన్‌కు బదిలీ అయిన శ్రావన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ కావలి మున్సిపాలిటిలో బాధ్యతలు చేపట్టి మూడేళ్ళు అయ్యిందని, ప్రశాంతతకు మారుపేరు కావలి పట్టణమని ఇక్కడ నివసించడానికి అందరూ ఇష్టపడుతారని తెలిపారు. ఈ కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. నేను పనిచేసిన కాలంలో ప్రజ లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వ చ్ఛంద సంస్థలు, పాత్రికేయులు వారి వారి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. పరిసర ప్రాంతాలకు ఎన్నో ఇండస్ట్రీస్ రాబోతున్నాయని రానున్న రోజుల్లో పట్టణం రూపురేషఖలు మారిపోతుందని తెలిపారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌ని సత్కరించిన కల్లయ్య



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ పదోన్నతి పొం ది శ్రీకాకుళం మున్సిపల్ కార్పో రేషన్‌కు బదిలీపై వెలుతున్న సందర్భంగా మంగళవారం టిడ పి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య సా ధనిక మున్సిపల్ కార్యాల యం లోని ఆయన చాంబర్‌లో ఆయ నను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినం దనలు తెలిపారు.